## ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల విశ్వాసభరిత సంఘటనల అసక్తికర ప్రస్తావన

**హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 17.08.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

నేడు కూడ నేను కొందరు బద్రి అనుచరులను గూర్చి ప్రస్తావించెదను. వారిలో ముందుగా హజ్రత్ ఆమిర్ బిన్ రబియా గలరు. హజ్రత్ ఉమర్ (రజి) గారి తండ్రి అయిన ఖత్తాబ్ గారితో వీరి వంశీయులకు సాన్నిహిత్యం ఉండేది. ఈ కారణం వలనే హజ్రత్ ఉమర్ (రజి) మరియు హజ్రత్ ఆమిర్ (రజి) ల మధ్య చివరి వరకు స్నేహం కొనసాగింది. వీరు ప్రారంభ కాలంలోనే ఇస్లాంను స్వీకరించిరి. వీరు ఇస్లాంను స్వీకరించిన సమయం నాటికి ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దారే అర్కమ్‌లో ఆశ్రయంను ఏర్పాటు చేయలేదు. హజ్రత్ ఆమిర్ (రజి) తన భార్య అయినా లైలా బిన్తె హస్మతో పాటు హబ్షా వైపు (ఎబిసీనియా) వలస వెళ్ళిరి. ఆ తరువాత మక్కాకు తిరిగి వచ్చి, మదీనా వైపునకు వలస వెళ్ళిరి. హజ్రత్ ఆమిర్ బిన్ రబియా భార్యకు మహిళలో అందరికన్న ముందుగా మదీనాకు వలస వెళ్ళిన గుర్తింపు గలదు. వీరు ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు బదర్ మరియు ఇతర యుద్ధాలన్నింటిలో పాల్గొన్నారు. హిజ్రి 32వ సంవత్సరము వీరు మృతి చెందిరి. వీరు అనస్ వర్గమునకు చెందినవారు.

హజ్రత్ ఆమిర్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్ల ఇలా తెల్పిరి. మీలో ఎవరైనా పార్థివ దేహం (జనాజ)ను చూసి దానితో పాటు వెళ్ళలేకుండినచో అతడు జనాజను చూసి అది అతనిని దాటి ముందుకు వెళ్ళువరకు లేచి నిలబడవలెను.

అబ్దుల్లాహ్ బిన్ ఆమిర్ తన తండ్రి ఆమీర్‌తో ఇలా ఉల్లేఖించెను. వారు ఒక రాత్రి నమాజ్ సల్పుటకు మేల్కొనిరి. అది హజ్రత్ ఉస్మాన్ (రజి) విషయములో ప్రజలు భిన్నభిప్రాయములు కల్గి ఉన్నటువంటి సమయం. అప్పటికే అల్లరులు ప్రారంభమైనాయి. ప్రజలు వారిని శపించసాగిరి. ఆ కాలమును గూర్చి తెల్పుచూ వారిట్లనిరి. నేను నమాజ్ సలిపి మరల పడుకున్నాను. ఆ సమయములో నేనొక స్వప్నమును చూశాను. అందులో ఒకరు అతడు తన సజ్జనులను ఇలాంటి ఉపద్రవముల నుండి కాపాడినట్లు నిన్ను కూడఈ ఉపద్రవం నుండి కాపాడమని దుఆ చేయుటకు లెమ్ము అల్లాహ్‌తో దుఆ చేయుమని నాతో అనిరి. కావున హజ్రత్ ఆమిర్ బిన్ రాబియా నిద్రనుండి మేల్కొని నమాజ్ సల్పి దుఆ చేసిరి. అందువలన వారు అనారోగ్యమునకు గురి అయినారు. ఆ తరువాత వారు తమ గృహము నుండి బయటకు వెళ్ళలేదు, చివరికి వారి పార్థివ దేహం(జనాజ) యే బయటకు వెళ్ళినది. వారిని అట్టి ఉపద్రవం నుండి కాపాడుటకు అల్లాహ్ తాలా వారి కొరకు ఈ మార్గమును ఎంచుకొనెను.

ఒక సందర్భములో ఒక వ్యక్తి హజ్రత్ ఆమిర్ (రజి) తో ఇలా అనెను. అరబ్ మొత్తంలో అతి గొప్పదైన ఒక లోయ ప్రాంతమును నేను ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను బహుమానముగా అడుగగా వారు

నాకు దానిని ప్రసాదించిరి. కావున అందులోని కొంత భాగమును నేను నీకు ఇవ్వాలని అనుకుంటున్నాను. అది నీ జీవితంలో నీకే చెందుతుంది. నీ తదనంతరం నీ వారసులకు చెందుతుంది. అందుకు హజ్రత్ ఆమిర్ (రజి) అతనితో నీ ఆ ప్రాంత అవసరం నాకు ఏ మాత్రం లేదు. ఎందుకనగా నేడు మా ప్రపంచ ఆలోచనలన్నింటిని అంతమొందించు ఒక అధ్యాయము అవతరించినది. ఆ అధ్యాయము ఇది. اِقْتَرَبَ لِلنَّاسِ حِسَابُهُمْ وَهُمْ فِي غَفْلَةٍ مُّعْرِضُوْنَ అనగా ప్రజలకు తమ లెక్కలు చూపే సమయం ఆసన్నమైనది. అయినా కూడ వారు పరధ్యానములలో ఉండి ఈ వాస్తవమును మరచినారు. హుజూర్ అన్వర్ ఇలా తెల్పిరి. ఆ ప్రజ్వరిల్లే నక్షత్రాలలో దేవుని పట్ల భక్తి భయము ఈ స్థాయిలో ఉండేది. వాస్తవానికి వీరే ధార్మికతకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చువారు.

హజ్రత్ ఆమిర్ బిన్ రబియాతో మరొక కథనము గలదు. జైద్ బిన్ ఆమిర్ ఇలా తెల్పిరి. హజ్రత్ ఇస్మాయిల్ సంతతిలో నుండి ఒక అవతారుని అవతరణ కొరకు నేను వేచియుంటిని. అతని నామము అహ్మద్. కాని బహుశ నేను వారిని చూడలేననే భావన నాలో కలుగుచుండెను. అయినా కూడ నేను వారిని విశ్వసించెదను. వారి స్వచ్ఛతను స్వీకరించెదను. అతడు ప్రవక్తయేనని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. ఒకవేళ మీలో ఎవరైనా వారి సమయమును పొందినచో వారు నా సలాంను వారికి తెలియజేయండి. వారి సమయమును గూర్చి నేను కొన్ని సంకేతములను తెల్పుచున్నాను. అవి మీపై బహిర్గతము కాకుండ ఉండలేవు. వారు ప్రళయకాలంనకు చాలా ముందుగా గాని, ప్రళయ కాలమునకు సమీపంలో గాని అవతరించరు. వారి తల నీలాలు ఒత్తుగా గాని, పలుచగా గాని ఉండవు. వారి కన్నులలో ఎరుపుదనం ఎల్లప్పుడు కనిపించును. వారి భుజాల మధ్యన ప్రవక్తృత్వ చిహ్నము ఉండును. వారి నామము అహ్మద్. మక్కా పట్టణం వారి జన్మస్థలముగా, బైఅత్‌ను స్వీకరించు స్థలముగా ప్రఖ్యాతి గాంచును. తరువాత కాలములో వారి వంశీయులు వారిని అక్కడి నుండి వెళ్ళగొట్టుదురు. వారి వంశీయులు వారి సందేశమును ఇష్టపడరు. ఫలితముగా వారు యస్రబ్ (మదీనా) వైపునకు వలస వెళ్ళెదరు. హజ్రత్ ఆమిర్ (రజి) ఇట్లు తెల్పిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన తరువాత నేను వారికి జైద్‌ను గూర్చి వివరించితిని. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సమాధనమిచ్చిరి. నేను అతనిని స్వర్గములో చూశాను.

రెండవ అనుచరుడు హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్ గారు. హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్ అన్సారులోని బనూ అద్ది బిన్ నజ్జార్ వర్గీయులకు చెందినవారు. వీరి తండ్రి మిల్‌హాన్ యొక్క అసలు పేరు మాలిక్ బిన్ ఖాలిద్. హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్ గారి తల్లి పేరు ములైకా బిన్త్ మాలిక్. వీరి సోదరి హజ్రత్ అమ్మే సలీమ్ హజ్రత్ అబూ తల్హా అన్సారి గారి భార్య మరియు హజ్రత్ అనస్ బిన్ మాలిక్ యొక్క తల్లి. వీరి రెండవ సోదరి హజ్రత్ ఉమ్మే హర్రామ్ హజ్రత్ ఉబాద బిన్ సామత్ యొక్క భార్య. హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్ హజ్రత్ అనస్ (రజి) యొక్క మేనమామ. వీరు బదర్ మరియు ఉహద్ యుద్ధాలలో పాల్గొనిరి. బిఇరే మఊవూన దుర్ఘటణలో వీరు అమరులైరి.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ఈ విధముగా ఉల్లేఖించిరి. హజ్రత్ హర్రామ్ బిన్ మిల్‌హాన్‌ను బిరే మఊవూన రోజున బర్చితో వారిని పొడ్చినప్పుడు వారు తమ రక్తమును చేతిలోకి తీసుకొని తన ముఖము మరియు తలపై చల్లుకొనెను. ఆ తరువాత فُزْتُ بِرَبِّ الْكَعْبَةِ అని నినాదించెను. అనగా కాబ యొక్క సంరక్షకుని ప్రమాణం, మేము మా జీవిత పరమార్థమును పొందానాము. హజ్రత్ అనస్ (రజి) మరల ఇలా ఉల్లేఖించిరి. నబీయే కరీం

సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు రాఇల్, జక్వాన్, బనూ లైహాన్ తెగలకు చెందిన కొందరు వ్యక్తులు వచ్చి మేము ఇస్లాంను స్వీకరించామని తెల్పిరి. ఆపై తమ తెగల వారికి భిన్నముగా తమకు సహాయమును అందించమని కోరిరి. అందుకు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారి సహాయం కొరకు 70 మంది అనుచరులను పంపిరి. హ్రజత్ అనస్ మరల ఇలా తెల్పిరి. మేము వారిని ఖారిలుగా పిలుచుకునేవారము. పగలు వారు వంటచెరుకును తీసుకవచ్చేవారు, రాత్రి వేళలో నమాజ్‌లు సలుపేవారు. అలాంటి వారిని ఆయా తెగలవారు తమ వెంట తీసుకవెళ్ళిరి. బిఇరే మఅవూన ప్రాంతమునకు చేరుకోగానే ఆ తెగల వారు తమ కపటంను బహిర్గతపర్చి వారందరిని హతమార్చిరి. అందుకు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక నెల రోజుల పాటు కొన్ని కథనాల ప్రకారం నలుబది రోజుల వరకు నమాజ్‌లలో నిలబడి రాఇల్, జక్వాన్ , బనూ లైహాన్ తెగలను శపిస్తూ దుఆలు చేసిరి. ఆ ఖారీల విషయములో బాధ పడినంతగా మరో సందర్భములో అంతగా బాధపడినట్లుగా నేను వారిని ఎన్నడు చూడలేదు. హుజూర్ అన్వర్ ఇట్లనిరి. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటయే తమ పారమార్థమని విశ్వసించిన వారే వీరు. ప్రాపంచిక సాఫల్యములు వీరి ముఖ్య లక్షణము కాదు. కావున అల్లాహ్ తాలా కూడ వారి పట్ల సంతృప్తి చెందినట్లు వారిని గూర్చి ప్రకటణ కూడ చేసెను.

బిఇరే మఅవూన దుర్ఘటణలో అమరులవుచూ అనుచరులు దుఆ చేసిరి. ఆ దుఆ ఈ విధముగా గలదు. اَللّٰهُمَّ بَلِّغْ عَنَّا نَبِيَّنَا اَنَّا قَدْ لَقِيْنَاكَ فَرَضِيْنَا عَنْكَ وَرَضِيْتَ عَنَّا అనగా ఓ అల్లాహ్! మేము నీలో కలిసిపోయాము. మేము నీతో సంతృప్తి చెందాము, నీవు మా పట్ల సంతృప్తి చెందావను విషయమును నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు మా ఈ పరిస్థితిని గూర్చి తెలియపర్చుము. హ్రజత్ అనస్ (రజి) ఇలా తెల్పిరి. జిబ్రయీల్ అలైహిస్సలాం నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకొని, మీ అనుచరులు అల్లాహ్‌తో కలసిపోయారు అతడు వారి పట్ల సంతృప్తిని కలిగి ఉన్నాడనే విషయమును తెలియపర్చెను.

హ్రజత్ సఅద్ బిన్ ఖౌలా అను మరొక అనుచరుడు గలడు. వీరు కూడ ప్రారంభీకులలో లెక్కింపబడేవారు. వీరు హబ్షా వైపు రెండవసారి వలస వెళ్ళువారిలో గలరు.

హ్రజత్ సఅద్ బిన్ ఖౌలా బదర్ యుద్ధములో పాల్గొన్న సమయంలో వారి వయస్సు 25 సంవత్సరాలు. వీరు బదర్, ఉహద్, ఖందఖ్, సులహ్ హుదేబియ్యాలో కూడ పాల్గొనిరి. వీరు హ్రజత్ సునైఅ అస్లమియా గారి భర్త గారు. వీరు హజ్జతుల్ విదా (చివరి హజ్) ప్రయాణంలో మృతి చెందిరి.

మరొక అనుచరుని నామము అబూ లహీసం. హ్రజత్ అబూ లహీసం రజియల్లాహు అనుహు అజ్ఞాన కాలంలో కూడ విగ్రహారాధన చేసేవారు కాదు. వాటిని దూషించేవారు. కొందరి దృష్టిలో వీరు బైఅత్-ఏ- ఉక్బా ఊలా కంటే ముందు హ్రజత్ అసద్ బిన్ జరార ప్రచారం వలన మదీనాలో ఇస్లాంను స్వీకరించిరి. బైఅత్ ఉక్బా ఊలా సమయంలో మక్కా వైపు వేళ్ళే 12 మంది బృందంలో వీరు కూడ ఒకరు. మక్కా చేరుకొని వీరు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బైఅత్ చేసిరి. సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) గారు ఈ విధముగా వ్రాసిరి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల నుండి వేరుగా వెళ్ళి ఒక లోయలో వారిని కలుసుకొనిరి. వారు మదీనా పరిస్థితులను గూర్చి పూర్తి సమాచారమును అందించిరి. ఈ సారి వారందరు వరసగా హుజూర్ (స) చేతిలో బైఅత్ చేసిరి. ఈ బైఅత్ మదీనాలో ఇస్లాం స్థాపన కొరకు ఒక పూనాది రాయి వంటిది. బైఅతే ఉక్బా సానియా సమయంలో పాల్గొన్న 70 మందిలో ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం 12 మందిని బాధ్యులుగా నియమించినప్పుడు అబూ లహీసం కూడ ఆ 12

మందిలో ఒకరుగా నియమించబడిరి. ఒక కథనములో ఈ విధముగా గలదు. బైఅతే ఉక్బా సందర్భమున హజ్రత్ అబూ లహీసం ఇలా విన్నవించుకొనిరి. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ! మీ జాతి వారిపై మీకు విజయం చేకూరినప్పుడు మీరు మమ్ములను వదిలిపెట్టి తిరిగి మీ జాతి వారి వద్దకు వెళ్ళకుము. అలా వెళ్ళి మాకు వలస ప్రమాణ భంగంను కలిగించకుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విన్నవిపమును విని చిరునవ్వు చిందించి ఇలా సమాధానమిచ్చిరి. ఇక నుండి మీ రక్తం నా రక్తముగా లెక్కింపబడును. ఇక నుండి మీరు నా వారు, నేను మీ వాడిని. మీతో యుద్ధం చేయువారు నాతో యుద్ధం చేసినట్లే అగును, మీతో సంది కుదుర్చుకున్న వారు నాతో సంది కుదుర్చుకున్న వారగుదురు. రసూలే కరీం మక్కా నుండి ప్రస్థానం చేసిన తరువాత హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ మరియు హజ్రత్ అబూ లహీసం అన్సారీల మధ్య సోదరభావంను ఏర్పరిచిరి.

హజ్రత్ అబూ హురైర (రజి) ఇలా తెల్పిరి. ఒకరోజు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూ బకర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి) హజ్రత్ అబూ లహీసం అన్సారి ఇంటికి వెళ్ళిరి. హజ్రత్ అబూ లహీసం (రజి) ఆ ముగ్గురిని తన తోటలోకి తీసుకొని వెళ్ళిరి. అక్కడ ఒక దుప్పటి పర్చిరి. త్వర త్వరగా తోటలోకి వెళ్ళి ఖర్జూరములతో కూడిన ఒక గుచ్ఛను కోసుకొని వచ్చిరి. అందులో కొన్ని పండిన ఫలములు, కొన్ని పండని ఫలములు గలవు. వాటిని చూసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అబూ లహీసం! కేవలం పండిన ఫలములనే ఎందుకు కోసుకొని తీసుకరాలేదని అడిగిరి. అందుకు హజ్రత్ అబూ లహీసం ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరే స్వయముగా మీకు నచ్చిన తాజ ఫలములను కోసుకొని తినవలెననే కోరికతో నేను ఇలా తీసుకవచ్చానని సమాధానమిచ్చిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ ఉమర్ (రజి) తమ ఇష్టాను సారంగా ఖర్జూర ఫలములను భుజించిరి. ఆ తరువాత మంచి నీళ్ళు త్రాగిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. అల్లాహ్ ప్రమాణం! ప్రళయ దినమున ఈ మధురమైన అనుగ్రహములను గూర్చి ప్రశ్నించబడును. అనగా చల్లని నీడ, చల్లని నీరు, తాజ ఖర్జూరములను గూర్చి.

అల్లాహ్ తఆలా ఆయా అనుచరుల గొప్ప విశిష్టతలను పాటించు అనుగ్రహము మనకు కలిగించుగాక! వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! (ఆమీన్)

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ జుమా నమాజ్ తరువాత రెండు జనాజ నమాజ్‌లను చదువించెదనని తెలుపుచూ వారి విశిష్టతలను ప్రస్తావించిరి.

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

........................................................................

........................................................................

........................................................................